# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.09.08.2018.**

# విజిబుల్ పోలీసింగ్ కోసం విజయవాడకు 12 ఇంటర్ సెప్టర్ వాహనాలు

## *వాహనాలను లాంచనంగా ప్రారంభించిన రాష్ట్ర డిజిపి శ్రీ ఆర్.పి.ఠాకూర్ ఐపిఎస్*

విజయవాడ ఎక్కువ జనసాంద్రత కలిగిన నగరాల్లో ఒకటిగా ఉంది. అమరావతి రాజధానిలో భాగంగా విజయవాడ రూపుదిద్దుకుంటున్న తరుణంలో కమీషనరేట్ పరిధి విస్తరించడం, ప్రముఖులు, మంత్రులు మరియు ప్రభుత్వ అధికారుల రాకపోకలు పెరగడం, విజయవాడ కేంద్రంగా కొన్ని పరిపాలనా కార్యక్రమాలు జరగడం, వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఇక్కడకు వచ్చి స్థిరపడటం తద్వారా జనాభా సంఖ్య గణనీయంగా పెరిగింది.

ఈ నేపథ్యంలో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా సత్వర స్పందన, వేగవంతమైన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మెరుగైన సేవలు అందించడానికి వీలుగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ పోలీస్ శాఖకు 12 నూతన వాహనాలను కేటాయించగా ది.09.08.2018న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి శ్రీ ఆర్.పి.ఠాకూర్ ఐపిఎస్ గారు వాటిని లాంచనంగా ప్రారంభించారు.

వీటితో పాటు ప్రజల సమస్యలను వీడియో, ఫొటో, టెక్స్ట్ మెసేజ్ రూపంలో తెలియజేసేందుకు **వాట్సప్ (నెం. 7328909090)** నంబరును కూడా లాంచనంగా ప్రారంభించడం జరిగింది.

నూతనంగా ప్రారంభించిన ఇంటర్‌సెప్టర్ వాహనాల్లో 4 మహీంద్ర స్కార్పియోలు మరియు 8 మహేంద్రా కె.యు.యు–300 వాహనాలు ఉన్నాయి. వీటిని నగరంలోని 12 ముఖ్యకూడళ్ళల్లో ఉంచడం జరుగుతుంది, ఈ వాహనాలు అత్యవసర సందర్భాల్లో, సంచలనాత్మక సంఘటనలు జరిగినప్పుడు, నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలు నేర నిరోధానికి, జనసామర్థ్యం ఉన్న రద్దీ ప్రాంతాల్లో మరియు ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనా కార్యక్రమాలు, నాకాబంధీ జరిగే సుదర్భంలో ఇంటర్‌సెప్టర్ వాహనాలు సమర్థవంతంగా పని చేసేందుకు చర్యల తీసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర డి.జి.పి గారు మాట్లాడుతూ...ఉన్న సదుపాయాలను వాడుకుని కొత్త పోలీస్ ఇంటర్‌సెప్టర్ వాహనాలు తీసుకొచ్చి నందుకు విజయవాడ పోలీస్ కమీషనర్ గారిని అభినందించారు, ప్రజలభద్రతకన్న వేరేది ఏది ఎక్కువ కాదన్నారు, ఎటువంటి సదుపాయాన్నైనా వెంటనే అందిస్తామన్నారు. ప్రస్తుతం 12 వాహనాలు ప్రారంభించిన ఇంటర్‌సెప్టర్ వాహనాలు నగరం అంత కవర్ అయ్యే విధంగా మరిన్న వాహనాలు ఇస్తామన్నరు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత ఉపయోగించుకోవడం ద్వారా ప్రజలకు పూర్తి మెరుగైన సేవను అందించవచ్చునని మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆలోచన అని దానిని మనందరం కూడా ఆచరణలో పెట్టాలని, విజయవాడ పోలీస్ కమీషనర్ ఆ ఆలోచనలకు ఆధునిక పరిజ్ఞానం ఉపయోగించి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ వాట్సప్ మరియు ఇతర యాప్‌లతో ప్రజలకు మరింత చేరువ అవుతున్నారన్నారు. డి.జి.పి కార్యాలయం నుండి ఎటువంటి సహాయం కావాలన్నా పూర్తిగా అందిస్తామన్నారు.

ఈ సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు మాట్లాడుతూ...విజయవాడ పోలీస్ శాఖ ద్వారా నగర ప్రజలకు భద్రత కల్పించడం, వారిలో భద్రతా భావాన్నిపెంపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో రాష్ట్ర డిజిపి గారి చొరవతో నగరంలో ఇంటర్‌సెప్టర్ వాహనాలను ప్రాంభించడం జరిగిందన్నారు.

ముఖ్యమైన ప్రదేశంలో ఇంటర్‌సెప్టర్ వాహనాలను ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని, ఏదైనా సంఘటన జరిన వెంటనే చర్యలు తీసుకునేందుకు ఇదొక పోలీస్ ఔట్‌పోస్టు మాదిరిగా 24 గంటలు అందుబాటులో ఉంటాయని తద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై ప్రజలకు భద్రతా భావం కలిగేందుకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు. వాహనం నిలిపి ఉంచిన ప్రదేశంలో చుట్టు ప్రక్కల ప్రజలకు ఏదైనా సమస్య ఉత్పన్నమైనప్పుడు ఇంటర్‌సెప్టర్ వాహనం వద్దకు వచ్చి వారి సమస్యలను తెలియజేసేందుకు వీలుగా ఉంటుందన్నారు. అలాగే వీడియో, ఫొటో, టెక్స్ట్ మెసేజ్ రూపంలో **వాట్సప్ నెంబర్ 732890909**0 ద్వారా తెలియజేయవచ్చున్నారు.

ఇంటర్‌సెప్టర్ వాహనాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం జరిగిందని, ఈ వాహనాల్లో వి.హెచ్.ఎఫ్ సెట్, ఎం.పి.డి. డివైజ్‌లు, బ్రీత్ అనలైజర్, డిజిటల్ కెమేరా, జిపిఎస్ డివైజ్, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్, బాడీ ప్రొటెక్టర్, హెల్మెట్, అగ్నిమాపక యంత్రాలు, ఫస్ట్‌ఎయిడ్ కిట్, రోప్, డ్రాగన్ లైట్, వాటర్ క్యాన్, కార్డన్ టేప్ బండిల్, ట్రాఫ్ కోన్‌లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

విజయవాడ బందర్‌రోడ్డులోని శ్రీ కె.ఎస్. వ్యాస్ కాంప్లెక్స్ ఎదురుగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్, కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీకాతం ఐఏఎస్, ఎస్ఐబి జాయింట్ డైరక్టర్ శ్రీ ఆర్.ఏ.ఓ.చంద్రశేఖర్ ఐపిఎస్, ఇంటిలిజెన్స్ ఏడిజి శ్రీ ఏ.బి.వెంకటేశ్వరరావు ఐపిఎస్, లా & ఆర్డర్ ఏడిజి శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్,, సిఐడి ఏడిజి శ్రీ అమిత్‌గార్గ్ ఐపిఎస్, విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్ మరియు నగరంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---xx---